తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
02 మే 2025
పేజీలు : 8
Follow :

# ఇంటర్ – పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించాలి

■ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు ■ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) :** ప్రభుత్వ ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇటీవల ఫలితాలు పొందిన మంథని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/కళాశాల, మైనారిటీ బాలికల గురుకుల కళాశాల 10వ తరగతి , ఇంటర్ విద్యార్థులు కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. మంథని లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 10వ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిందని, అత్యుత్తమ మార్కులు సాధించిన ఎం అజయ్ కుమార్ 573, ఆర్ అభినవ్ 566, ఆర్ కౌశిక్ భార్గవ్ 563,పి .చందు 561,డి.శివ చరణ్ తేజ 558 మార్కులు విద్యార్థులను,ఫలితాలు రావ డానికి కష్టపడ్డ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల బాలురు (మంథని) 96% ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. జె, శ్రీనివాస్ ఎంపిసి 983 మార్కులు, జే సంతోష్ 963 అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, ఫలితాలు రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మంథని లో ఉన్న బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 93% విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారని , మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం టాపర్లుగా నిలిచిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్, మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అస్మా జబీన్, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ఆటల వల్ల మానసికోల్లసం పెంపొందుతుంది

● చిన్నారులు వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి
● ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలనీ మే 01 (జనంసాక్షి) :** ఆటల వల్ల మానసికోల్లసం పెంపొందు తుందని, చిన్నారులు వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. బుధవారం రాత్రి 8 ఇంక్లైన్ కాలనీలోని డా..ఎపిజే అబ్దుల్ కలాం స్టేడియం నందు వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏపీజే అబ్దుల్ కలాం క్రీడా ప్రాంగణంలో వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఫుట్ బాల్, వాలీ బాల్ బాస్కెట్ బాల్ క్రీడలలో 25 రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు పరిసర ప్రభావిత గ్రామాల పిల్లలు ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటుజిఎం మాలోత్ రాముడు డిజిఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, క్రీడల సెక్రటరీ, డివైపిఎం నల్లివెల్లివేణుగోపాల్, క్రీడల సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, కోఆర్డినేటర్ పోశం, బీ. దేవారెడ్డి, సంతోష్, క్రీడాకారులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా 'మేడే' వేడుకలు

## గనులపై రెపరేపలాడిన ఎర్రజెండాలు

**యైటింక్లయిన్ కాలనీ మే 01 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 డివిజన్లో 139వ మే డే వేడుకలను కార్మికులు, కార్మిక సంఘాల ఘనంగా నిర్వహించారు. మే డే సందర్భంగా గురువారం డివిజన్ పరిధిలోని అన్ని గనులు, విభాగాలపై ఎర్ర జెండాలు రెపరెపలాడాయి. సింగరేణి యాజ మాన్యం కార్మిక చట్టాలను అమలుపర్చకుండా కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తుందని కార్మిక సంఘాలు విమర్శించాయి. హక్కుల సాధనకై ఐక్య పోరాటాలతో ముందుకుసాగాలని పిలుపునిచ్చాయి.

**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో....**
సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ డివిజన్లో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించింది. గనులపై, యూనియన్ కార్యాలయం వద్ద జెండాలను ఎగురవేసి వేడుకలను నిర్వహించారు. యూనియన్ కార్యాలయం వద్ద బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్, నాయకులు కే. రాజరత్నం, ఎల్. ప్రకాష్, బీ. శ్యాంసన్, బి. అన్నారావు, బుర్ర తిరుపతి ఎజ్జ రాజయ్య, తాళ్లపెల్లి నారాయణ, చిట్టంపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**టీబీజీకెఎస్ ఆధ్వర్యంలో...**
సింగరేణి గుర్తింపు సంఘం టీబీజీకెఎస్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని అన్ని గనులు, ప్రాజెక్టులలో జెండాలను ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం యూనియన్ కార్యాలయం వద్ద సంఘం డివిజన్ ఉపాధ్యాక్షుడు



ఐలి శ్రీనివాస్ జెండా ఎగురవేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ...చికాగో అమరవీరుల స్ఫూర్తి తో కార్మిక వర్గం ఏకతాటిపై నిలిచి ఎనిమిది గంటల పని విధానం, పనికి తగ్గ వేతనం కార్మిక హక్కులు సాధించుకోవడానికి స్ఫూర్తి నింపిన దినమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, బేతి చంద్రయ్య ముసుకుల అనిల్ రెడ్డి, మల్లేశ్వరరావు, కస్తూరి నారాయణ రెడ్డి, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో.....
సింగరేణి ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో మే డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక కోడ్లను తీవ్రంగా వ్యతిరేకించాలని కార్మికులందరూ ఐక్యంగా వారి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంగర రవీందర్, మార్కెండయా, ఆకుల రాజిరెడ్డి, అవినాష్, రమేష్, సత్తయ్య పాల్గొన్నారు.

ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో...
గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి మే డే జెండా ఆవిష్కరించి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి బుచ్చమ్మ బండ పద్మ వి.రాధ, సమ్మక్క ఈ. మేరీ కే.శారద ప్రేమ్కుమార్, గట్టయ్య లింగయ్య శ్రీలత, ఏ.రాజేశ్వరి, ఆర్. మదనమ్మ తదితరులు పాల్గొన్నారు.

**హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో.....**
హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో గనులు, ప్రాజెక్టులపై, యూనియన్ కార్యాలయంలో సెంట్రల్ సెక్రటరీ గోసిక అశోక్ మే డే జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

**సీఐటీయూ ఆధ్వర్యంలో....**
సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) రామగుండం-2 కార్యాలయం నందు బానోత్ వినయ్ అధ్యక్షతన మేడే ఉత్సవాలను ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో ఉల్లి మొగలి, వెంకన్న, శ్రీహరి, రాంప్రసాద్, లింగయ్య, శివకుమార్, రాజేందర్, తిరుపతి, రాకేష్పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం

- ఇది ఆర్ కృష్ణ అన్న 50 ఏళ్లుగా గల్లీ నుంచి ఢిల్లీ వరకు సుదీర్ఘ పోరాట విజయం
- మల్యాల సంజీవ్ గౌడ్ జాతీయ బీసీ విద్యార్థి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు

**సుల్తానాబాద్,మే 01(జనంసాక్షి) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్లో జన గణనలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వా నిర్ణయాన్ని స్వాగతి స్తున్నామని, కుల గణన ద్వారా విద్యా, ఉద్యోగ ,రాజకీయ, సామా జిక ,ఆర్థిక పరంగా వారి స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయి.ఎవ్వరి ప్రాతినిధ్యం ఎంత అనే లెక్కలు బయటకు వస్తాయి,తద్వారా సామాజిక న్యాయం సాధ్యం కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని యావత్ భారతదేశం స్వాగతిస్తుందని జాతీయబిసి విద్యార్థి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్ అన్నారు. ఇది ఆర్ కృష్ణయ్య 50 ఏళ్లుగా గల్లి నుండి ఢిల్లీ వరకు పోరాట విజయమని, ఎన్నో ధర్నాలు సభలు సమావేశాల ద్వారా ప్రధానమంత్రి నుండి కేంద్ర మంత్రుల వరకు ముఖ్యమంత్రి ఒత్తిడి తెచ్చి అనగారిన వర్గాలకు, కుల గణనతోనే సామాజిక న్యాయం జరుగుతుందని పార్లమెంటు లోపల బయట గలం విప్పి గర్జించిన ఉద్యమ నేత ఆర్ కృష్ణయ్య అని కొనియాడారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమిత్ షా కేంద్ర క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.



# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అలాగే ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కరీంనగర్ లోని పార్చ్యూన్ మెడికేర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ ముప్పిడి రాజశేఖర్ రెడ్డి సహకారంతో సుమారు 300 మందికి పైగా గుండెకు సంబంధించి 2 డి ఈకో ..ఈసీజీ.. రక్త మధుమేహ పరీక్షలు నిర్వహించారు. సహాయ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఆప్తమాలజిస్ట్ బుద్ధార్తి సతీష్ కుమార్ కంటి పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేడగొని వెంకటేష్ తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం..

# క్రీడలలో గెలుపోటములు సహజం: మల్లప్ప పటేల్

**పెద్ద కొడప్గల్ మే 01 (జనంసాక్షి):**



క్రీడలలో గెలుపు ఓటములు సహజమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ తెలిపారు. పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహించిన "కాటేపల్లి అండర్ 17 ప్రీమియర్ లీగ్" క్రికెటర్ టోర్నమెంట్ గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ మాట్లాడుతూ.. ప్రతి యువకుడు జీవితంలో క్రీడలకు సమయం కేటాయించాలని సూచించారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజంగా తీసుకోవాలని సూచించారు. తదనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి విజేతగా నిలిచిన "మధురా వారియర్స్" టీంకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ 4000 రూపాయలు, బహుమతి అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన "గ్రే ప్యాంటర్స్" టీం కు చిన్న కొడప్గల్ సొసైటీ వైస్ చైర్మన్ గంగాగౌడ్ 2000 రూపాయలు, బహుమతి ప్రధానం చేశారు. ప్రోత్సాహక బహుమతిగా కాటేపల్లి తండాకు చెందిన భామన్ జేతిలాల్ మొదటి విజేతలకు 1000 రూపాయలు, ద్వితీయ విజేతకు 500 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిలు, రాంచందర్, శంకర్, యువకులు అఫ్రోజ్, రాందాస్, రామాగౌడ్, జైనులాబొద్దీన్, తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన వైశ్య సంఘం నాయకులు

మంథని, (జనంసాక్షి) : తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నలమాచూ ప్రభాకర్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ ఎల్లంకి లింగమూర్తి, కోశాధికారి ఎల్లంకి రాజేందర్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా, మంత్రి శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొమురవెల్లి విజయకుమార్, పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్, సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్, వాసవి మాత దేవాలయం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వచ్చే నెల ఏడో తారీఖు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానించారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



**పెద్ద కొడప్గల్ మే 01 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో గురువారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ప్రభుత్వ పశు వైద్యశాల సిబ్బంది (ఆఫీస్ సబార్డినెంట్) శ్రీనివాస్ మాట్లాడుతూ.. 187 ఆవులకు, 207 గేదెలకు టీకాలు వేసినట్లు తెలిపారు. టీకాల సమయంలో కూడా పశు వైద్యుడు రాకపోవడంతో రైతులు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర రవీందర్, కాంగ్రెస్ నాయకులు మల్లప్ప పటేల్, ఇస్మాయిల్, బాల్రాజ్, రైతులు ఉన్నారు.



# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**ముస్తాబాద్ మే 01 (జనం సాక్షి )**
రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్న సందర్భంగా దేశంలో ఉన్న అసమానతలు తొలగించి కుల గణన చేయాలని సంకల్పించారు. కాంగ్రెస్అనుగుణంగా పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేయడం జరపడం జరిగింది.అసెంబ్లీలో ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి పంపి దానిని చట్టంగా మార్చి షెడ్యూల్ నైన్ లో చేర్చాలని కోరడమైనది.నేడూ రాహులు గాంధీ పోరాటం రేవంత్ రెడ్డి ఆలోచన దేశా వ్యాప్తంగా కుల గణన చేయాలని సంకల్పించారు.బీసీ బిడ్డలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నాం.కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి షెడ్యూల్ నైన్ లో చేర్చాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.జంతర్ మంతర్ వద్ద ధర్నా లో వివిధ పార్టీల ఎంపీలు వచ్చి మద్దతు తెలిపారు.దేశంలోనే పాలు రాష్ట్రాల్లో కుల గణన చేస్తానని పలు రాష్ట్ర ప్రభుత్వాలు తీర్మానించాయి.దేశంలో కూల గణనపై జరుగుతున్న ఒత్తిడి తట్టుకోలేక బిజెపి ప్రభుత్వం దానికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది.బిఆర్ఎస్ వారు అనాడు కుల గణన చెసి వారి రాజకీయ అవసరాల కోసం వాడుకున్నారు.

**తప్పని పరిస్థితుల్లో బీజేపీ ప్రభుత్వం దిగి వచ్చింది.**

బీజేపీ బిఆర్ఏస్ వారు మేము చేసినా కుల గణన పే తపుడు ఆరోపణలు చేశారు.ప్రతి దాన్ని రాజకీయ కోణంలో చూడటం మానుకోవాలి.రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు పోతాం. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# గ్రామపంచాయతీలను తనిఖీ చేసిన డిఎల్పిఓ

ముత్తారం (మంథని)
మండలం లోని సీతంపేట,ఖమ్మంపల్లి గ్రామపంచాయతీలను మంథని డివిజన్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ రికార్డులతోపాటు,పారిశుద్ధ్య పనులను పరిశీలించారు..గ్రామ పంచాయతీ పరిధిలో అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదు అని సూచించారు.సెగ్రిగేషన్ షెడ్ లోని కంపోస్టు ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శిలను, సిబ్బంది కి తగు సూచనలు జరిచేసినారు. వైకుంఠధామలు నర్సరీని సందర్శించి మొక్కలకు తగిన సమయంలో నీటిని పడుతూ నీటి ఎద్దడి లేకుండా చూడవలసిందిగా ఆదేశించారు .గ్రామపంచాయతీలలో ఇంటిటింకి తిరిగి గ్రామపంచాయతీ యొక్కపారిశుధ్య పనుల నిర్వహణ చెత్త సేకరణ పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అంతేకాకుండా గ్రామాలలో ఎల్ ఆర్ ఎస్ పథకం లో నమోదు చేసుకున్న దరఖాస్తు చూసుకున్న లబ్ధిదారులకు గ్రామ కార్యదర్శి రెన్యువల్ సంబంధించిన చెల్లింపులను లబ్ధిదారులకు తెలియపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు




# విజయ సాయి విద్యార్థులను అభినందించిన ఏసిపి

బోధన్, మే 1 ( జనంసాక్షి ) :
పదవ తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను బోధన్ ఎసిపి శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా విజయ సాయి ఉన్నత పాఠశా లలో విద్యార్థులను ఉద్దేశించి బోధన్ ఎసిపి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ మార్కులు ఒకటే విద్యార్థి పురోగతికి కొలమానం కాదని మార్కులు తక్కువ వచ్చిన వారు తెలివి తక్కువ వారు కాదని సమాజం పట్ల ఒక మంచి అవగాహనతో ఉంటూ ఉన్నత విద్యను అభ్యసించాలని ఆయన విద్యార్థులను కోరారు. ఏదైనా జీవితంలో సాధించాలంటే ఒక ప్రణాళికబద్ధమైనటువంటి ఆలోచన ఉండాలని మార్కులు తగ్గినంతమాత్రాన కృషించి పోవాల్సిన అవసరం లేదని పట్టుదలతో సాధించి ముందరికి పోవాలని ఏసీబీ శ్రీనివాస్ కోరారు. ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్ మాట్లాడుతూ వంద శాతం ఉత్తీర్ణత



సాధించినటువంటి మా విద్యార్థులకు అభినందనలు తెలియజేయడంతో పాటు తల్లిదండ్రులకు మాపై ఉంచిన నమ్మకాన్ని ఎల్లప్పుడూ ఇలానే నిలబెట్టుకుంటామని ముమ్ముందు కూడా మంచి రిజల్ట్ రావటానికి తల్లిదండ్రులుగా మీరు మాపై పెట్టిన బాధ్యతను విస్మరించకుండా పనిచేస్తామని ఇంతటి రిజల్ట్ రావటానికి కారణమైన మా అధ్యపక అధ్యాపకేత్ర బృందానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థులను బొకే మరియు షాల్స్ తో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

# దేశ వ్యాప్తంగా జనగణన తో పాటు సమగ్ర కుల గణన చేపట్టాలి

**కామారెడ్డి జిల్లా మే 1 (జనం సాక్షి)**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో గురువారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాపశివరాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ కులగలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అసెంబ్లీలో ఆమోదించి పార్లమెంట్ కు పంపడం జరిగిందని, దాని కనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్యాబినెట్ కుల గనలతో పాటు కుల జనగణన చేయగలుగుతాం.కేంద్ర క్యాబినెట్ సంచలన నిర్ణయం తీసుకుందని.దేశవ్యాప్తంగా జనగణన తో పాటు సమగ్ర కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షనీయం అని బీసీ సంఘాలు అనుబంధ సంఘాలు కుల సంఘాలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా బీసీ సంక్షేమం సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, విశ్రాంతి లేకుండా నిర్విరామంగా చేసిన ఉద్యమ ఫలితమే ఈ విజయం.ఏప్రిల్ రెండున ఢిల్లీ కేంద్రంగా జంతర్ మంతర్లో దాదాపు 2000 బీసీ శ్రేణులతో జాజుల శ్రీను అన్న నేతృత్వంలో



విజయవంతంగా జరిగిన బిసి పోరు గర్జన ఫలితమే ఈరోజు కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం ఈ విజయానికి సహకరించిన అన్ని బీసీ సంఘాలకు అనుబంధ సంఘాలకు కుల సంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మన ఉద్యమం ఇంతటితో ఆగి పోకూడదని, మేమెంతో మాకు అంత మన వాటా మనకు దక్కేంతవరకు కొనసాగుతూనే ఉండాలని, అప్పటివరకు ఎప్పటి లాగానే జాజుల శ్రీను అన్న తో మనము అడుగులో అడుగు కలిపి గొంతుకి గొంతు తోడై కొనసాగాలి అని ఆశిస్తున్నానన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి అలాగే క్యాబినెట్ సభ్యులందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివ రాములు జిల్లా విద్యార్థి సంఘం నీల నాగరాజు, జిల్లా యూత్ అధ్యక్షులు ఐరేని సందీప్, రాష్ట్ర కార్యదర్శి వి నాగరాజు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మారోజు మోహనా చారి, ఆజి అబ్దుల్ హాజీ, షేర్, ఎస్ సాయి గౌడ్, సహాయ కార్యదర్శు లు మెరుగు రవికుమార్, పి ప్రవీణ్ కుమార్, మందుల సంఘం జిల్లా అధ్యక్షులు ఏ నాగరాజు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి వడ్ల సురేష్, విద్యార సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ దయాకర్, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు జుర్రిగల నరసయ్య తదితరులు కుల బాంధవులు పాల్గొన్నారు.



## ఘనంగా మేడే ఉత్సవాలు

**పిట్లం,మే 01, (జనంసాక్షి)**
మండల కేంద్రంలో ఎఐటి యూసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం జెండాను జిల్లా అధ్యక్షుడు బుర్రెం బాల్ రాజ్ జెండా ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలంటే కార్మికులు అంతా ఐక్యంగా ఉండాలని అన్నారు.కార్మికులు అంతా ఐక్యంగా ఉన్నప్పుడే పోరాటాలతో తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు.అనంతరం మిఠాయిలు పంచుకొని మేడే శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొనారు.

## ఎస్ ఎస్ సి లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించిన ఎంఈఓ రాఘవులు



**రాయికల్ మే 1(జనం సాక్షి):**
బుధవారం ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాలలో, రాయికల్ పట్టణంలోని వివేకవర్ధిని విద్యాలయంలో చదివి 576 మార్కులు సాధించిన గాజంగి హరిణ శ్రీ ,565 మార్కులు సాధించిన జన్నారపు వర్షాలను ఎంఈఓ శ్రీపతి రాఘవులు అభినందించారు. సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి, శ్రద్ధగా చదివి అత్యధిక మార్కులు సాధించడం చాల గర్వకారణం అని, ఇందుకు తోడ్పడిన తల్లిదండ్రులుపట్ల , విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో కూడా అత్యధిక మార్కులు సాధిస్తూ తమ తల్లిదండ్రుల పేరును ఉన్నత స్థానంలో ఉంచుతామని విద్యార్థులు అన్నారు. తమ విద్యార్థులు ఎస్ఎస్సి లో 100% ఉత్తీర్ణతతో పాటు 500 మార్కులకు పైగా 46 మంది విద్యార్థులు మరియు అత్యధిక మార్కులు సాధించడం పట్ల వివేకవర్ధిని విద్యాలయం ప్రధానోపాధ్యాయులు కైరం సత్యం సంతృప్తి వ్యక్తం చేశారు మరియు చక్కటి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.




## ఎస్ ఎస్ సి ఫలితాలలో జమ్మికుంట లోని విద్యోదయ విద్యార్థుల ప్రభంజనం..

### విద్యోదయ విద్యాసంస్థల డైరెక్టర్ ఏబూసి ఆర్యన్ కౌశిక్

జమ్మికుంట, మే 1 (జనం సాక్షి):
తేదీ30/5/2025 రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ ఎస్ సి 2025 పరీక్ష ఫలితాలలో విద్యోదయ విద్యార్థులు అఖండ విజయాన్ని సాధించినందున విద్యార్థులను విద్యోదయ విద్యాసంస్థల డైరెక్టర్ యెబూషి ఆర్యన్ కౌశిక్ విద్యార్థులను బోకెలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆర్యన్ కౌశిక్ మాట్లాడుతూ మా విద్యోదయ పాఠశాల విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించిన వారు పి. ఈశ్వర్ ప్రసాద్ 580/600, పి. తేజశ్రీ 569/600, డి. అశ్రిత 566/600, ఎన్. నాగరాజు 562/600, వి. వర్షిణి 561/600, ఎల్. సన 561/600, ఎల్. అభిరామ్ 560/600 లకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానన్నారు. అలాగే మా విద్యోదయ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారని వారన్నారు.ఈ సమావేశంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పరామర్శ

గంభీరావుపేట మే 1 (జనం సాక్షి):
గత కొద్ది రోజుల ముందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ గారి సోదరుడు యుండి జావీద్ , బైకు యాక్సిడెంట్లో అకాల మరణం చెందారు. ఇ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం , ఇ రోజు గంభీరావుపేట లొ హమీద్ , నివాసము కు వెళ్లి హమీద్ గారికి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ ఓదార్చారు, జావీద్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అన్నారు, మరియు వారి కుటుంబా సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, వారివెంట, ఎల్లారెడ్డి పెట మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, మాలమహానాడు అధ్యక్షులు దోసల చెంద్రం, పట్టణ అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ కోటలింగం, ఎడబోయిన ప్రభాకర్, పార్టీ సోషల్ మీడియా శంకర్ మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, మండల బిసి యువజన నాయకులు దేశెట్టి రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర నర్సయ్య, లక్ష్మీనారాయణ గౌడ్, బంగ్ల రాజు గౌడ్, జంగం రాజులు, మల్లయ్య యాదవ్, నుశ్రాతుల్లా,ఎశాల వెంకటి,గుడికాడి బాలయ్య, లక్కం నాంపల్లి, టేకుమల్ల ప్రవీణ్ కుమార్, గంద్యాడపు శంకర్ లు పాల్గొన్నారు.

## సైదాపూర్ తహసిల్దార్ గా నూతన బాధ్యతలు తీసుకున్న గుర్రం శ్రీనివాస్ గౌడ్

**సైదాపూర్ మే 01(జనంసాక్షి)**




సైదాపూర్ మండల నూతన తహసీల్దార్గా గుర్రం శ్రీనివాస్ గౌడ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వహించిన దూలం మంజుల వీణవంక బదిలీ కాగ వీణవంక లో నిర్వహించిన గుర్రం శ్రీనివాస్ గౌడ్ సైదాపూర్ తహసీల్దార్గా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ ను నాయబ్ తాసిల్దార్ నాగార్జున గౌడ్,ఆర్ఐలు వినోద్,సతీష్ సీనియర్ అసిస్టెంట్ సంతోషిని సిబ్బంది రాజు కుమార్, శరత్,జ్యోతి,రాధిక పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు. తహసిల్దార్ మాట్లాడుతూ మండల ప్రజలకు మెరుగైన సేవలు అందేలా తన వంతు సహకారం చేస్తానని అన్నారు.

## మే డే శ్రమజీవుల పండుగ - పోలాడి రామారావు

శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు పోరాడారని. పోరాటాల ఫలితంగానే కార్మికుల్లో చైతన్యం వెల్లి విరిసిందని శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని, కార్మికులు తమ హక్కులు సాధించుకున్న రోజే ఈనాటి మేడే రోజని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. గురువారం ఇక్కడ సమాఖ్య కార్యాలయం లో నిర్వహించిన మేడే దినోత్సవ కార్య క్రమంలో పోలాడి రామారావు పాల్గొని మాట్లాడారు. కార్మికులు కర్షకులు అధునాతన పరిజ్ఞానంతో ముందుకెళ్లాలని కోరుతో, కార్మిక వర్గం తరపున నిలబడే వారికి అండగా ఉండటమే తమ ధ్యేయమని తెలుపుతూ దేశంలోని కార్మికులందరికి పోలాడి రామారావు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సమాఖ్య నాయకుల తో కలిసి మీడియా ప్రతినిధులతో రామారావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనగణతో పాటు కులగణన చేపడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయంతోదేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చుతుందని , ఎన్నో సామాజిక సమస్యల పరిష్కారానికి మార్గ నిర్దేశనం అవుతుందని పోలాడి రామారావు పేర్కొన్నారు.ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వ పాలకులకు దన్యవాదాలు తెలుపుతూ



దీనికి కాల పరిమితి తో చట్టబద్ధత తో కూడిన పార దర్శకంగా పక్కా ప్రణాళిక విది విధానాలు ప్రకటించాలని పోలాడి విజ్ఞప్తి చేశారు.



## దేశ వ్యాప్త కులగణన అభినందనీయం..

రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్..

గోదావరిఖని, జనంసాక్షి: దేశ వ్యాప్తంగా కులగణన చేయడం అభినందనీయమని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.కులగణనకు కేంద్ర కేబినెట్ ఆమోదించిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,మంత్రి పొన్నం ప్రభాకర్,సలహాదారు కే. కేశవరావు, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మధు యాష్కీతో ఎంపీలు, కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు లతో కలిసి అభినందించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం



గోదావరిఖని, జనంసాక్షి:రామగుండం నియోజకవర్గం 18వ డివిజన్ పరిధిలోని అల్లూరు గ్రామంకు చెందిన పులి రాకేష్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారి పరిస్థితి తెలుసుకొని వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్ఆర్ఐ వ్యాల్ల హరీష్ రెడ్డి స్పందించారు. తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను రాకేష్ కు అందించాల్సిందిగా వీహెచ్ఆర్ టీం సభ్యులకు ఆదేశించారు. ఆయన ఆదేశానుసారం గురువారం 8ఇంక్లైన్ కాలనీ ఫౌండేషన్ ఇంచార్జ్, మెలుగూరి శ్యామ్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులందరూ పులి రాకేష్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆ మొత్తాన్ని అందించారు. పులి రాకేష్ మాటా్లడుతూ ఎక్కడో అమెరికాలో ఉండి కూడా రామగుండం నియోజకవర్గంలో ఉన్న ఉద్యమకారుల బాగోగులు తెలుసుకుంటూ వారికి అవసరమైన సాయాన్ని వీహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న హరీష్ రెడ్డికి, అలాగే స్థానికంగా ఉన్న రామగుండం టీం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, భవిష్యత్తులో నా ఆరోగ్యం కుదుటపడగానే తప్పకుండా పేద ప్రజలకు అండగా ఉండే ఫౌండేషన్ కు నా వంతు సహకారాన్ని అందిస్తానని రాకేష్ తెలిపారు. వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు యశ్వంత్, కన్నం ఆకాష్, బత్తిని శివప్రసాద్, వంశీ, బాదే అక్షిత్, గుడిసెల అన్వేష్, దుర్గం వాసు, పొన్నగంటి రాజు, గుడిసెల పరమేష్ లతోపా టు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాడి తిరుమల్, కడమండ శ్రీహరి కొండ సురేష్ లతో పాటు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితురాలికి ఆర్థిక సహాయం

గోదావరిఖని, జనంసాక్షి: గౌతమ్‌నగర్‌కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మల్లమ్మ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ తుండగా వెలుగు సామా జిక స్వచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో, గడవేన సదానంద సునీత దంపతుల పెళ్లి రోజు సందర్భంగా 25 కేజీల రైస్ బ్యాగ్ ఇవ్వడం జరిగింది. అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. మల్లవ్వకు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సదానందం సునీత పెళ్లి రోజు సందర్భంగా వారి వంతు సహాయం గా 25 కేజీల రైస్ బ్యాగ్ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. దాతలు ఇంకా ఎవరైనా ఉంటే మల్లవ్వకు వైద్య ఖర్చులకోసం సహాయ సహకారాలు అందించాలని సురభి శ్రీధర్ దాతలను కోరారు.వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు లయన్ డాక్టర్,వేముల రమేష్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తూము నరసయ్య పాల్గొన్నారు.



# రాహుల్ పోరాటంతోనే మోదీ కులగణన నిర్ణయం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ (జనంసాక్షి):దేశవ్యాప్తంగా ప్రభుత్వం కుల గణన చేయాలని నిర్ణయం తీసుకోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వాగతించారు. వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్న సందర్భంగా దేశంలో ఉన్న అసమానతలు తొలగించి కుల గణన చేయాలని సంకల్పించారు. దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేయడం జరిగింది. అసెంబ్లీలో ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి పంపి దానిని చట్టంగా మార్చి షెడ్యూల్ నైన్ లో చేర్చాలని కోరడమైనది. రాహుల గాంధీ పోరాటం రేవంత్ రెడ్డి ఆలోచన దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని సంకల్పించారు. నేడు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ విజయంగా భావిస్తున్నాం. కుల గణన చేయడం ద్వారా మన రాష్ట్రం దేశానికి ఒక రోల్ మోడల్ గా నిలుస్తుంది అన్నారు.వెనుకబడిన వర్గాల లెక్క తేల్చి వారికి ఉద్యోగ, విద్య రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించాలని భారత్ జూడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ సంకల్పించారు. బిసి బిడ్డగా తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పొన్నం ప్రభాకర్ ప్రవేశ పెడితే బలపరిచే అవకాశం నాకు లభించింది. ఎన్ని అడ్డంకులు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కుల గణన



నిర్వహించి బీసీ ల సంఖ్య 56.36 శాతంగా లెక్క తేల్చారు. బీసీ బిడ్డలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నాం. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి షెడ్యూల్ నైన్ లో చేర్చాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. జంతర్ మంతర్ వద్ద ధర్నా లో వివిధ పార్టీల ఎంపీలు వచ్చి మద్దతు తెలిపారు. దేశంలోనే పలు రాష్ట్రాల్లో కుల గణన చేస్తానని పలు రాష్ట్ర ప్రభుత్వాలు తీర్మానించాయి. దేశంలో కూల గణనపై జరుగుతున్న ఒత్తిడి తట్టుకోలేక బిజెపి ప్రభుత్వం దానికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. బిఆర్ఎస్ వారు అనాడు కుల గణన చేసి వారి రాజకీయ అవసరాల కోసం వాడుకున్నారు. తప్పని పరిస్థితుల్లో బీజేపీ ప్రభుత్వం దిగి వచ్చింది బీజేపీ బిఆర్ఎస్ వారు మేము చేసినా కుల గణన పై తప్పుడు ఆరోపణలు చేశారు. ప్రతి దాన్ని రాజకీయ కోణంలో చూడటం మానుకోవాలి రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు పోతాం అన్నారు.

# కులగణన ద్వారా వెనుకబడిన వర్గాల అభివృద్ధి

బీజేపీ రాష్ట్ర నేత ప్రతాప రామకృష్ణ .. మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



వేములవాడ (జనంసాక్షి):కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు మెరుగైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి అవకాశాలు అందుతాయని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వారి రాజ్యాంగ స్ఫూర్తి తోనే దేశంలోని జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది అన్నారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీపీఏ) సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ సందర్భం గా వేములవాడ పట్టణంలో బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు సంబరాలు జరిపారు. ప్రధాన మంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ కేంద్ర నిర్ణయాన్ని హర్షించ దగ్గ విషయం అన్నారు. ఇది సామాజిక న్యాయం దిశగా ముందడుగు అని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు మెరుగైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందంటూ నేతలు తెలిపారు. దేశ అభివృద్ధిలో ప్రతిఒక్కరి సమాన భాగస్వామ్యం ఉండాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దృక్పథానికి ఇది ప్రతిబింబమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రేగుల మల్లికార్జున్, గుడిసె మనోజ్, అన్నం నర్సయ్య,మహంకాళీ శ్రీను, గంటి కనకయ్య,బిళ్ళ కృష్ణహరి, జవ్వాజి శేఖర్, నామాల శేఖర్, కోరేపు నరేష్, రేగుల శ్రీకాంత్, గడ్డమిది శ్రీనివాస్, మెరుగు లక్ష్మణ్, వివేక్ రెడ్డి, నేరెళ్ల సాయి, మంత్రి రమేష్, పొత్తూరి వెంకటేష్, రఘుపతి,హరీష్ గౌడ్, యశ్వంత్, బుర్ర మనీష్, తడుక రాజు పట్టణ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'పది' ఫలితాల్లో 'విద్యోదయ' ప్రభంజనం

జమ్మికుంట(జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ ఎస్ సి 2025 పరీక్ష ఫలితాలలో విద్యోదయ విద్యార్థులు అఖండ విజయాన్ని సాధిం చినందున విద్యార్థులను విద్యోదయ విద్యాసంస్థల డైరెక్టర్ యెబూషి ఆర్యన్ కౌశిక్ విద్యార్థులను బోకెల తో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సం దర్భంగా ఆర్యన్ కౌశిక్ మాట్లాడుతూ మా విద్యోదయ పాఠశాల విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించిన వారు పి. ఈశ్వర్ ప్రసాద్ 580/600, పి. తేజశ్రీ 569/600, డి. అశ్రిత 566/600, ఎన్. నాగరాజు 562/600, వి. వర్షిణి 561/600, ఎల్. సన 561/600, ఎల్. అభిరామ్ 560/600 లకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నాన్నారు. అలాగే మా విద్యోదయ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారని వారన్నారు.ఈ సమావేశంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






## 'పది'ఫలితాల్లో సత్తాచాటిన 'సింగరేణి' విద్యార్థులు

గోదావరిఖని, జనంసాక్షి:స్థానిక సింగరేణి హైస్కూల్ సెక్టార్- 2 పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పదవతరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలల అన్నింటిలో ఉత్తమంగా మొదటి, మూడు, నాలుగు స్థానాల్లో నిలిచారు.ఎనిమిది మంది విద్యార్థులు ఐదు వందలకు పైగా మార్కులు సాధించి తమ సత్తా చాటారు.ఈ సందర్భంగా మొదటి స్థానంలో నిలిచిన కుమారి అస్మిత ను జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్ రామగుండం ఏరియా1 అభినందనలు తెలిపారు. కరస్పాండెంట్ డి.కిరణ్ బాబుగారు , పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, ఇతర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయి నులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## జనగణనతోపాటు కులగణన జరపడం హర్షణీయం

బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్..

గోదావరిఖని, జనంసాక్షి: దేశంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. జనగణనతోపాటు కులగణన కూడా చేపట్టాలని నరేంద్ర మోదీ సర్కారు నిర్ణయించింది. ఈ నిర్ణయంపై బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ హర్షం వ్యక్తం చేస్తున్నాను. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. సామాజిక సమానత్వం సాధన: "మోదీ సర్కార్ కులగణన నిర్వహించడం సామాజిక సమానత్వం లక్ష్యానికి దోహదం చేస్తుంది. అందరికీ న్యాయం చేయడం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బిజెపి కట్టుబడింది. కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాల చరిత్ర, సామాజిక గణన పై కేవలం రాజకీయ ప్రయోజనాల కోసంగానే మిగిలిపోయాయి. మోదీ సర్కార్ కులగణనను పారదర్శకంగా, సరైన పద్ధతిలో నిర్వహించడానికి సంకల్పబద్ధంగా ఉంది. ఈ నిర్ణయం సామాజిక న్యాయం సాధించడానికి దోహదం చేయడమే కాకుండా, ప్రతి వర్గం, ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి కూడా మంచి మార్గం అవుతుంది. కులగణనకు సంబంధించి గడిచిన అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ స్వార్థ రాజకీయాలు చేసింది.ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి వర్గానికి పునరుద్ధరణ చిహ్నంగా నిలుస్తుంది. సామాజిక న్యాయాన్ని పొందుపరిచేందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి బిజెపి ఎస్సీ మోర్చా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎస్.కుమార్ పేర్కొన్నారు.

## పరామర్శ

**గంభీరావుపేట (జనంసాక్షి):**గత కొద్ది రోజుల ముందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ గారి సోదరుడు యండి జావీద్ , బైకు యాక్సిడెంట్లో అకాల మరణం చెందారు. ఇ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం , ఇ రోజు గంభీరావుపేట లో హమీద్ , నివాసము కు వెళ్లి హమీద్ గారికి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ ఓదార్చారు, జావీద్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అన్నారు. మరియు వారి కుటుంబా సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, వారివెంట, ఎల్లారెడ్డి పేట మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, మాలమహానాడు అధ్యక్షులు దోసల చెంద్రం, పట్టణ అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ కోటలింగం, ఎడబోయిన ప్రభాకర్, పార్టీ సోషల్ మీడియా శంకర్ మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, మండల బిసి యువజన నాయకులు దేశెట్టి రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర నర్సయ్య, లక్ష్మీనారాయణ గౌడ్, బంగ్ల రాజు గౌడ్, జంగం రాజులు, మల్లయ్య యాదవ్, నుస్రత్తుల్లా,ఏశాల వెంకటి,గుడికాడి బాలయ్య, లక్కం నాంపల్లి, టేకుమల్ల ప్రవీణ్ కుమార్, గంద్యాడపు శంకర్ లు పాల్గొన్నారు.

# ఊరూరా ఘనంగా మేడే వేడుకలు

గోదావరిఖనిలో.. కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మేడలు వంచాలని, సింగరేణి ప్రవేటికరణకు వ్యతిరేకంగా కార్మికవర్గామంతా పోరాడాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక వర్గానికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మేడలు వంచాలని, సింగరేణి ప్రవేటికరణకు వ్యతిరేకంగా కార్మికవర్గామంతా పోరాడాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక వర్గానికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. టీబీజీకేస్ ఆర్ జీ.1 ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యక్షులు నూనె కొమురయ్య హాజరై జండా ఆవిష్కరణ చేసి కార్మిక సోదరులందరికీ 139వ మేడే శుభాకాంక్షలు తెలిపారు మే డే సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గోదావరిఖనిలోని పలు ప్రాంతాల్లో కార్మికులు, కార్మిక సంఘాలను కలిసిన మక్కాన్ సింగ్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠాకూర్, మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో ఘనంగా నిర్వహించిన మేడే వేడుకల్లో ఏఐటియుసి నాయకులు.కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధనకై పాలకులను, యాజమాన్యాలను నిలదీసే బలమైన గొంతుక ఎర్ర జెండా ఏఐటియుసి అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. మేడే పతాకావిష్కరణ అనంతరం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ నుంచి రీగల్ షుమార్టు వరకు 139 మీటర్ల మేడే పతాకం తో ర్యాలీ నిర్వహించారు. రామగుండంలో..అంతర్జాతీయ కార్మికదినోత్సవమైన మేడే ను పురస్కరించుకొని గురువారం. సిపిఐ (ఎం ఎల్ ) న్యూ డెమోక్రసి జిల్లా కమిటి ఆధ్వర్యంలో. ఉమ్మడి రామగుండం మండలంలోని పలు గ్రామాలలో జెండా అవష్కరణ చేసి వేడుకలు నిర్వహించారు. మేడే వేడుకల ప్రాధాన్యత గురించి కార్మికులకు వివరించారు ఈ కార్యక్రమాలలో నాయకులు మేరుగు చంద్రయ్య. పైడిపెల్లి రమేష్. కోడిపుంజుల బుమేష్. భూషిపాక దేవయ్య. మాలేం తిరుపతి. బొంతు ఆనంద్ పాల్గొన్నారు. ముస్తాబాద్‌లో మండల కేంద్రంలోని వివిధ గ్రామాలతో పాటు కార్మికులు మేడే దినోత్సవాన్ని మండల కార్మిక అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యం లో నిర్వహించారు ఈ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్ల బాల్‌రెడ్డి మాట్లాడారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని మేడే జెండాను ఆవిష్కరించారు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం హాజరై మాట్లాడారు. మంథనిలో మే డే సందర్భంగా రామగిరి మండల భవన నిర్మాణ కార్మికుల కార్యాలయము నందు మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.బోధన్‌లో మే డే సందర్భంగా బోధన్ ఇఫ్టు కార్యాలయం వద్ద ఎర్ర జెండాను జిల్లా అధ్యక్షుడు పుట్ట వరదయ్య ఆవిష్కరించారు. ముత్తారం మండలంలో పలు గ్రామాలలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ,సిపిఎం కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు,హమాలీ సంఘం నాయకులు,గ్రామ పంచాయితీ కార్మికులు,వివిధ గ్రామాలలో కార్మిక దినోత్సవ వేడుకలను నిర్వహించి పలు సంఘాల కార్యాలయల ఎదుట జెండాలను ఆవిష్కరించారు.వేములవాడలో మే డే సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం వేములవాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్ జెండా ఎగురవేసి అనంతరం ఆయనమాట్లాడారు.వేములవాడ పట్టణంలోని గుమ్మిపుల్లయ్య భవన్లో మేడే ను పురస్కరించుకొని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు జెండాను ఎగురవేశారు. గాంధారిలో దుర్గం గ్రామంలో ఆటో స్టాండ్ వద్ద ఎర్ర జెండా ను సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు సతీష్, ఆవిష్కరించారు. కామారెడ్డిలో మేడే ఉత్సవాలను ఎఐటియుసి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. టీచర్స్ కాలనీలో ఆఫీస్ కార్యాలయము స్థలంలో, పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద,ప్రభుత్వ ఆసుపత్రిలో,మున్సిపల్ ఆఫీస్ ముందు నాయకులు జెండా ఎగురవేశారు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మేడే సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కమ్మర్పల్లిలో సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంతా ఆఫీస్ వద్ద మండల కార్యదర్శి బి.అశోక్, భగత్ సింగ్ విగ్రహం వద్ద జిల్లా నాయకులు సారా సురేష్ హాశకొత్తూరు గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంతా సీనియర్ నాయకులు జి. సత్యనారాయణ ఎర్రజెండాలను ఎగరవేశారు. రామారెడ్డి మండలంలో గ్రామపంచాయతీ వర్కర్స్‌తో టి యు సి ఐ ఆధ్వర్యంలో అరుణ పథకాలను ఎగరవేయడం జరిగింది. ఇల్లందకుంటలో సిఐటియు కార్మిక సంఘం ఇల్లందకుంట మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు అనుబంధ సంఘాలైన హమాలి కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల, ఆధ్వర్యంలో మల్యాల, శ్రీరాములపల్లి, వంతడుపుల, ఇల్లందకుంట గ్రామాల్లో జెండా ఆవిష్కరణ చేశారు .కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో కార్మికుల దినోత్సవం సందర్భంగా గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో కార్మికులు జెండా ఎగరావేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు





























# ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 1 (జనంసాక్షి)**
బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో జనగణనతో పాటు కులగణన చేయాలని నిర్ణయించిన మేరకు హర్షం వ్యక్తం చేస్తూ ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు గంధ మల్ల ఆనంద్ గౌడ్ పిలుపు మేరకు ఓబీసీ మోర్చా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు తోట బాలరాజు అధ్యక్షతన ఓబిసి పట్టణ అధ్యక్షులు ఉప్పు లక్ష్మీపతి ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంజిత్ మోహన్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతరాజు వెంకటేష్, పెరిక, గోపు స్వామి ఓబిసి పట్టణ ప్రధాన బిజెపి పట్టణ అధ్యక్షులు మోటో శ్రీకాంత్, ఒబిసి పట్టణ ప్రధాన కార్యదర్శి కానకుంట గోవర్ధన్, జిల్లా అధికార ప్రతినిధి అవధూత నరేందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ప్రవీణ్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎంకే రామచంద్రం %శీఎష% పట్టణ ఉపాధ్యక్షులు పి.బి లింగం, ఓబీసీ పట్టణ కార్యదర్శి రాజేంద్రరావుబిజెపి పట్టణ ఉపాధ్యక్షులు రజనీకాంత్, బిజెపి సీనియర్ నాయకులు అల్లం ప్రభాకర్ రెడ్డి, ఏనుగు శ్రీధర్ రెడ్డి బిజెపి నాయకులు ఓబిసి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు పట్టణ అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్, మరి ఓబిసి అధ్యక్షులు తోట బాలరాజు, మరియు పెరిక వెంకటేష్ మాట్లాడుతూ జనగణనతో పాటు కుల గణన చేయాలని కేబినెట్లో మోడీ తీసుకున్న నిర్ణయానికి తాము సంతోషం వ్యక్తం చేస్తూ మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశామని,ఈ నిర్ణయము భారతదేశ ప్రజలు హర్షించదగినది అని, తెలంగాణలో కాంగ్రెస్ చేసిన కులగనన అస్తవ్యస్తంగా అడ్డదిడ్డంగా తప్పులు తడకగా ఉన్నదని, ఇప్పుడు కేంద్రం చేపట్టబోయే జనగణన మరియు కులగనన తో అన్ని వర్గాల యొక్క జనాభా పై స్పష్టత వచ్చే అవకాశం ఉందని దాని ప్రకారమే ప్రభుత్వ పథకాలు ఇతర స్కీములు వర్తింప చేయబడతాయని ,ఇలాంటి సాహసోపేత నిర్ణయం మోడీ కె సాధ్యమని గత ప్రధానులెవ్వరు ఇలాంటి ధైర్యం చేయలేదని పేర్కొన్నారు.

# రెండంతస్తుల భవనం నుండి పడి మహిళా మృతి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 1 (జనం సాక్షి)
జగ్గయ్యపేట మండలము, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన బండి అలియాస్ పసుపులేటి పూజిత అను ఆమెకి, అదే మండలానికి చెందిన పసుపులేటి సాయి కి ఇచ్చి 2024 ఆగస్టు 23 నాడు వివాహం జరిపించగా, వారిద్దరు కూడా కామారెడ్డి అశోక్ నగర్ లో నివాసం ఉంటున్నారు. అయితే గత కొన్ని రోజుల నుండి పసుపులేటి సాయి, వేరే ఒక ఆమెతో ఫోన్లో మాట్లాడుతున్నాడనే విషయం మీద అతని భార్య అయిన పూజిత భర్తను ప్రశ్నించగా, భార్యాభర్తల మధ్యన గొడవ జరిగిందని, అదేవిధంగా వివాహ సమయంలో ఒప్పుకున్న అర ఎకరం భూమి రిజిస్ట్రేషన్ చేసే విషయంలో కూడా గొడవ జరిగిందని, అంతేకాకుండా2025 ఏప్రిల్ 30 నాడు రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో తన కూతురు పూజిత, అల్లుడు సాయి ఇద్దరు ఇదే విషయంలో గొడవ పడినారని, ఆ విషయాన్ని మనసులో ఉంచుకొని, తనని ప్రతి విషయంలో భర్త సాయి ఇబ్బంది పెడుతున్నాడని మనస్థాపం చెంది బిల్డింగ్ పైకి ఎక్కి తనంతట తానుగా గాని లేదా మరేదైనా కారణం చేతగాని, బిల్డింగ్ పైనుంచి కిందపడి తీవ్ర రక్తస్రావం గాయాలై చనిపోయినట్లుగా, పూజిత తండ్రి కృష్ణారావు ఇచ్చిన దరఖాస్తుపై, ఆమె భర్త అయిన సాయిపై కేసు నమోదు చేయడం జరిగిందిని.పోస్టుమార్టం అనంతరం మృతురాలి శవాన్ని అంత్యక్రియల గురించి వారి బంధువులకు అప్పగించడం జరిగిందని కామారెడ్డి సీఐ చంద్రశేఖర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఫరీద్ పేటలో పూర్వ విద్యార్థుల బడి బాట



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 1 (జనం సాక్షి)**
కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలోని ఫరీద్ పేట గ్రామంలో ఉన్న పాఠశాలలో ఓనమాలు దిద్ది ఉన్నత స్థానంలో ఉన్నత ఉద్యోగాల్లో, వ్యాపార రంగాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి తిరుగుతూ బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యారులు అసిస్టెంట్ ప్రొఫెసర్ వి. శంకర్ మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతులు,ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టి పూర్వ ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి మరియు ఊరు బడిని బతికించుకోవడం ప్రతి పూర్వ విద్యార్థి బాధ్యత అన్నారు. అదే విధంగా పాఠశాలలో 6వ తరగతి నుండే ఐఐటి, నీట్ పోటీ పరీక్షలకు అనుగుణంగా విద్య బోధన ఉండే విధంగా బాధ్యత పూర్వ విద్యార్థులు తీసుకుంటారని అదే విధంగా పాఠశాల మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు తగిన ఆర్థిక వనరులు కల్పించేందుకు పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూత ఇచ్చేందుకు సంసిద్ధమని అన్నారు, మన ఊరు మన బడి మన బాధ్యత అన్న నినాదంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా అందరూ కృషి చెయ్యాలన్నారు. కావున ప్రతి తల్లి తండ్రులు మన ఊరు బడిలో మీ పిల్లలని చేర్పించాలని ప్రతీ ఇంటికి తిరుగుతూ తల్లి తండ్రులకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పల్లె రమేష్ గౌడ్, ఎంఈఓ రాం మోహనరావు, సిద్ద రాం రెడ్డి, సీఐ వెంకట్ రాజ్ గౌడ్, కొంగల వెంకట్, బట్ట రాజు, లక్ష్మి రాజ్యం, దీపక్ గౌడ్, వెంకట్ రాములు, చిన్నయ్య, బట్టెంకి బాలరాజు, గోపాల్ రెడ్డి, సాయి రెడ్డి, శ్రీకాంత్, బాలరాజు గౌడ్, ఎల్లాగౌడ్, సురేష్, నాగరాజు, సత్యం రెడ్డి, వీర చారి, లక్ష్మి నారాయణ, మరియు ఉపాధ్యాయులు మరియు అంగన్ వాడి టీచర్స్ పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా కులగణన కాంగ్రెస్ విజయమే

## జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 1 (జనం సాక్షి)
కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ విజయమని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు తొలగించడానికి దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశారన్నారు. ఇందుకోసం ముందుగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేసి అసెంబ్లీలో బిల్లు పెట్టి దేశ వ్యాప్తంగా కులగణ చర్చ జరిగేటట్లు చేసి తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు.కుల గణన ఆధారంగా బీసీ లకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని తెలిపారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని పేర్కొనడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇది ఒక్క గొప్ప మార్పుగా భావిస్తున్నామని దీని ద్వారా సామాజిక రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ పాలన తరహాలో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పాలన కొనసాగిస్తూ అన్నీ వర్గాల అభివృద్ధి,సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకోవడమే ప్రజా పాలనకు నిదర్శనమన్నారు. తెలంగాణలో కుల గణన చేయడానికి బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రులకు,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# వాలీబాల్ శిక్షణ శిబిరం 14న ప్రారంభం



గాంధారి, మే 01(జనంసాక్షి)
తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, ఆధ్వర్యంలో కోనసాగే వేసవి వాలీబాల్ శిక్షణ గాంధారి మండలం మాతు సంగెం, జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాల, శిబిరాం ను వ్యాయామ ఉపాధ్యాయుడు, వాలీబాల్ కోచ్ లక్ష్మణ్ రాథోడ్, గురువారం ఉదయం ప్రారంబించారు. ఉదయం సాయంత్రం కొనసాగే ఈ శిక్షణ శిబిరంలో ఎవరైనా పాల్గొనచ్చు అన్నారు. బామాన్ నాయక్, స్పోర్ట్స్ ఫౌండేషన్ ఈ శిక్షణ శిబిరముకు క్రీడా పరికరాలు అందజేస్తుంది. 2010 నుండి ప్రతి ఏడాది ఈ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# బీసీ లెక్చరర్ అసోసియేషన్ తరపున సన్మానం

ఆర్మూర్ మే 1 ( జనం సాక్షి):
2024- 25 సంవత్సరానికి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో ఆర్మూర్ పట్టణానికి చెందిన చెందేసి సాయి శరణ్ 600 మార్కులకు గాను 565 మార్కులు సాధించాడు. బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ తరపున చెందేసి ప్రవీణ్ కుమార్,సరిత దంపతుల కుమారుడు చెందేసి సాయి శరణ్ ను బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ తరపున శాలువాతో సత్కరించి పూలమాల వేశారు.విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి కుటుంబానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విఠల్,జిల్లా అధ్యక్షుడు జక్కుల రాధ కిషన్, కుటుంబ సభ్యులు ఉన్నారు.



# జనాభా లెక్కలతోనే కులగనాన సర్వే

కథలాపూర్, మే 1, (జనం సాక్షి )
కథలాపూర్ మండలలో భారతీయ జనతా పార్టీ శాఖ అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో కథలాపూర్ మండల కేంద్రంలో కేంద్రప్రభుత్వం జనాభా లెక్కలతో పాటే కులగణన జరిపే విధంగా తీసుకున్న నిర్ణయానికి హర్షిస్తూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్ల పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దయ్య లక్ష్మినర్సయ్య, కాసోజీ ప్రతాప్, కథలాపూర్ మహేష్,నరెడ్ల రవి,కంటే రాజం, మల్యాల శ్రీకర్, కోడిపెల్లి అనీల్, గంగామల్లయ్య, కోరుట్ల రాజేష్,చారి,మారుతి, శ్యామ్,శ్రీకాంత్ మరియు అభిమానులు పాల్గొన్నారు.



# కులగణనతో దేశంలో సామాజిక ఐక్యత బలపడుతుంది

పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) : భారతదేశ వ్యాప్తంగా జనగణన తో పాటే కుల గణనను చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు గురువారం పెద్దపల్లి పట్టణ మరియు మండల శాఖల ఆధ్వర్యంలో పెద్దపల్లి జెండా చౌరస్తాలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణనను చేపట్టాలని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. పారదర్శకతతో దేశవ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకంటే సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నట్టు ప్రకటించింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వారి స్వార్థ రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయి.ఇలాంటి వాటితో సమాజంలో



సందేహాలు చాలా ఉంటాయి.కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండాలన్న లక్ష్యమే ధ్యేయంగా కులగణను చేపట్టడం జరుగుతుందన్నారు..ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు,తంగేడ రాజేశ్వర్ రావు,పోల్సాని సంపత్ రావు, మేకలశ్రీనివాస్, కావేటి రాజగోపాల్,,ఈర్ల శంకర్ ,వొల్లే తిరుపతి,రాజాం మహంత కృష్ణ, పూరేళ్ల రాజేశం,ఉప్పుకిరన్, ఎర్రోళ్ల శ్రీకాంత్,బొడ్డుపల్లి కుమార్,జాపతి శ్రీనివాస్,గాదాసి సతీష్, ఉమేష్, వేణు,బొడ్డుపల్లి సంపత్,పడాల శ్రీనివాస్, బొడ్డుపల్లి కుమార్,బొడ్డుపల్లి అంజి,పొగుల రాజు,కుక్క అంజి,శివ సాయి,శివయ్య,జె.సంపత్,అజయ్ నాయక్,మహేష్, వంశీ,సురేష్,సతీష్ సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట నూతన తహసిల్దార్ గా సిహెచ్ రాజు బాధ్యతల స్వీకరణ..



**జమ్మికుంట, మే 1 (జనంసాక్షి):**
జమ్మికుంట మండల తాసిల్దార్ గా పనిచేసిన రమేష్ బాబు సాధారణ బదిలీలో భాగంగా శంకర పట్నం కు బదిలీ కాగా కరీంనగర్ రూరల్ తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిహెచ్ రాజు జమ్మికుంటకు బదిలీ అయ్యారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో రాజు బాధ్యతలు స్వీకరించగా సిబ్బంది శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు తమ సమస్యలు ఉన్నట్లయితే నేరుగా కార్యాలయానికి వచ్చి తమను కలిసి సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తానని ఆయన పేర్కొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం



**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలో గల ఐ ఎన్ టి యు సి భవనంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు భద్రపు శ్రీను, ఎరుకల బాబురావు, వవిలాల రాజేందర్ పెగడ రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదానం శిబిరంలో దాదాపు 26 మంది తిరుపతి యాదవ్ అభిమానులు రక్తమిచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రక్తం ఇచ్చిన 26 మంది యువకులకు తోట్ల తిరుపతి యాదవ్ పండ్లు, ఫ్రూట్ జ్యూస్ అందచేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమం సమీక్ష సమావేశం

**పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) :**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా అధికారులు కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్రీయ బాల స్వస్థత సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి మాట్లాడుతూ పోషణ లోపాలు ఉన్న (స్యామ్ మరియు మ్యామ్) పిల్లలను గుర్తించి వారికి ఎన్. ఆర్. సి. (న్యూట్రిషన్ రీహాబిలిటేషన్ సెంటర్) కు పంపాలి అని అన్నారు. ఎదుగుదల లో లోపాలు, మానసిక లోపాలు ఉన్న పిల్లల ఉన్నత ఆసుపత్రుల కు చికిత్స కు పంపాలి అని అన్నారు. పుట్టుక లోపాలు అనగా గుండె రంధ్రం, గ్రహణ మొర్రి, వంకర కాళ్లు ఉన్న వారిని ఉన్నత ఆసుపత్రుల కు పంపి శస్త్ర చికిత్సలు చేయించాలి అని అన్నారు. 0 నుండి 6 సంవత్సరముల వయసు గల పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించుచున్నారు. కంటి సంబంధిత సమస్యలు ఏమైనా ఉన్నచో వారికి తగిన చికిత్స అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏప్రిల్ 7, నుండి నేటి వరకు 298 అంగన్ వాడి కేంద్రం లలో 13949 మంది పిల్లలకు పరీక్ష లు నిర్వహించారు, ఎదుగుదల లోపాలు ఉన్న పిల్లల 169 మంది పిల్లల ను, కంటి సంబంధిత సమస్యలు వున్న వారిని 33 మంది పిల్లలను గుర్తించి చికిత్స నిమిత్తం వివిధ ఉన్నత ఆసుపత్రుల కు రిఫర్ చేయడం జరిగింది అని అన్నారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారి డా.బి. కిరణ్ కుమార్, ఆర్. బి. ఎస్. కె. డాక్టర్ లు, ఫార్మసిస్ట్ లు , ఎ. ఎన్. ఎం. లు పాల్గొన్నారు.



## విద్యుత్ కార్మికులను సన్మానించిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్

✧ ఫ్యూజాఫ్ కాల్ కార్యాలయానికి ఫ్యాన్ అందజేత
✧ ఆదర్శంగా నిలుస్తున్న మిట్టపల్లి ప్రవీణ్ కుమార్

**సుల్తానాబాద్,మే 01(జనంసాక్షి) :**
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ లోని విద్యుత్ కార్మికులకు బిజెపి సీనియర్ నేత సామాజికవేత్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కాంపెల్లి సుధాకర్ లైన్ ఇన్స్పెక్టర్,కొంగుల లక్ష్మణ్ లైన్మెన్,కొలడినేష్ అసిస్టెంట్ లైన్మెన్,ఒడ్నాల రమేష్ ఆన్ మాన్,నాంపల్లి సదానందం లను ఘనంగా సన్మానించి బహుమతి అందజేశారు. వెంకట స్వామి విగ్రహం ముందు గల,విద్యుత్ కార్మికులు ఉండే ఫ్యూజ్ ఆఫ్ కాల్ కార్యాలయాన్ని,సందర్శించిన మిట్టపల్లి ప్రవీణ్ అక్కడి రేకుల షెడ్ లోని వేడిని చూసి చలించి పోయి, వెంటనే సీలింగ్ ఫ్యాన్ సొంత ఖర్చులతో తెప్పించి అమర్చినారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నేత సామాజికవేత్త, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,మాట్లాడుతూ ఆక్సిజన్ తర్వాత అతిముఖ్యమైనది విద్యుత్ అని, విద్యుత్ నిరంతరాయ సరఫరాలో పనిచేస్తున్నవారికి మెరుగైన సదుపాయాలు కల్పించాలని, వారు శ్రమదోపిడికి గురికాకుండచూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఇరికిల్ల శ్రీనివాస్,సర్వర్ పాషా పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో జిల్లా వైద్య అధికారిపై ఓ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యం కేసు పెట్టడం సమంజసం కాదు

**– జిల్లా సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్**

**పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) :**
విధి నిర్వహణలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్న ప్రసన్న గోదావరిఖనిలో ఒక ప్రైవేట్ ఆసుపత్రి లో తనిఖీ నిర్వహించి అన్ రిజిస్టర్డ్ అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ను గుర్తించి తగిన చర్యలు తీసుకొనుచుండగా విధులకు విధులకు అడ్డుపడడం మరియు వారిపైనే యజమాన్యం వారి ఉద్యోగుచే కేసు పెట్టించడం సమంజసం కాదని ఈ సంఘటన ను ఖండిస్తూ జిల్లా వైద్య విధాన పరిషత్ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ మరియు సీనియర్ డాక్టర్లు గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసి వారి సంఘీభావాన్ని తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే అధికారులకు సహకరించాలని కోరారు.



## 96.89 శాతం విద్యార్థుల ఉత్తీర్ణత

**- జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి**

**పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) :**



బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పెద్దపెల్లి జిల్లాకు చెందిన 96.89 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.10వ తరగతి లో మొత్తం 7 వేల 387 మంది విద్యార్థులు పెద్దపల్లి జిల్లాలో హాజరు కాగా 7 వేల 157 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 108 పాఠశాలల్లో 100 శాతం పాస్ పర్సంటేజ్ నమోదయిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 'పిల్లల్ని ఊషన్నపల్లి పాఠశాలలోనే చదివించాలి

**శ్రీరాంపూర్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం నరెడ్ల సునీత**

**పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) :**



ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఆధ్వర్యంలో సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యానందిస్తున్నారని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చదివించాలని శ్రీరాంపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరెడ్ల సునీత అన్నారు. గురువారం ఆమె ఊషన్నపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వేసవి బడి శిబిరాన్ని ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఈర్ల సమ్మయ్య పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని, తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆయన సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆమె వాలంటీర్ సంధ్యకు పలు సలహాలు, సూచనలిచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ తాను ఇంకా 12 సంవత్సరాల పాటు ఊషన్నపల్లి గ్రామంలోని పాఠశాలలోనే ఉంటానని, పాఠశాలను, పిల్లల్ని అత్యద్భుతంగా తయారు చేయడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. ఊషన్నపల్లి గ్రామంలోని పిల్లల తల్లిదండ్రుల వద్దకు వచ్చి మాయమాటలు చెప్పి పుస్తకాల కోసం, ఫీజుల కోసమని డబ్బులు అడ్వాన్స్ గా తీసుకున్నట్లు తనకు సమాచారం ఉందని, తల్లిదండ్రులు ఎవరూ కూడా అలాంటి వారిని నమ్మవద్దని, డబ్బులు వృధా చేసుకోవద్దని ఆయన పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో వాలంటీర్ సంధ్య, పాఠశాల పిల్లలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకే రెండు చలివేంద్రాలు ప్రారంభించాం

- ఆపద ఉంది అంటే తాళ్లపల్లి మనోజ్ గౌడ్ అండగా ఉంటాడు
- విద్య ఉపాధి వైద్యం క్రీడలకు ప్రోత్సాహం
- ఆదర్శంగా నిలుస్తున్న తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు
- చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు పాల రామారావు
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్



**సుల్తానాబాద్,మే 01(జనంసాక్షి) :** వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తాళ్లపల్లి ఆగయ్య సేవ ఫౌండేషన్ ముందుకు వచ్చి ప్రజల బాసట నిలిచింది. బుధవారం మండలంలోని తొగరాయి ముఖ్య కూడలి తో పాటు కనుకుల గ్రామాలలో తాళ్లపల్లి ఆగయ్య సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు పాల రామారావు తో కలిసి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ అసలే ఎండలు ముదిరి ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ప్రజలు తమ అవసరాల రిత్య జరిగే ప్రయాణంలో ఇబ్బందులు కలగకూడదన్న లక్ష్యంతో కొంత ఉపశమనం కలిగించాలన్న తపనతో ప్రజలసౌకర్యార్థం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తాళ్లపల్లి మనోజ్ గౌడ్ చేసే ప్రతి కార్యక్రమానికి వెన్నంటి ఉంటున్న ప్రతి ఒక్కరికి పాల రామారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాందూరి వాసు, రామచంద్రారెడ్డి, కర్రె కుమార్, తిరుపతి రెడ్డి, కుమార్ బాబు, మైలారం నారాయణ, ఇల్లందుల శ్రీనివాస్, కోట కుమార్ రెడ్డి, ఆర్ఎంపీ వైద్యులు శ్రీనివాస్, భోగ సాయి, సతీష్, కోతి రెడ్డి రామ్ రెడ్డి, రాజు, అంజయ్య, శ్రీనివాస్, ఒరేయ్ అజయ్, తుమ్మ రాజేశం, ఉప్పు సది, శశి, క్యాదాసి ప్రణయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా వైద్య అధికారిని పై దాడి పట్ల ఖండిస్తున్నాం

- దళిత మహిళని చిన్న చూపు. మమత ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- మాదిగ మిత్రమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు,కోటగిరి పాపయ్య డిమాండ్

**సుల్తానాబాద్,మే 01(జనంసాక్షి) :** వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారిని అన్న ప్రసన్న కుమారి పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాదిగ మిత్రమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూఆ దాడిలో పాల్గొన్న గోదావరిఖని వైద్యులు హాస్పిటల్ నిర్వాహకులు పైన చట్టపరమైన చర్య తీసుకోవాలని కోరారు. హాస్పిటల్ సందర్శించడం కోసం వస్తే లింగ నిర్ధారణ స్కానింగ్ రూమ్ తాళం పెట్టిన హాస్పటల్ యజమాన్యం జిల్లా అధికారికే మర్యాద లేని హాస్పటల్ నిర్వాహకులు, ఒక దళిత మహిళ అని చిన్న చూపు చూస్తూ స్కానింగ్,రూమ్ తాళాలు కూడా తీయకుండా,వెంటనే స్థానిక ఎమ్మార్వో ను పిలిపించి, తన ఆధ్వర్యంలో జిల్లా అధికారి హాస్పటల్ సిబ్బంది తాళాలు పగలగొట్టడం జరిగింది. దాంట్లో బయటపడ్డ స్కానింగ్ బాగోతాలు జీర్ణించుకోలేని హాస్పిటల్ యజమాన్యం తనపై దాడి చేయడం కాకుండా స్థానిక మమత హాస్పిటల్ యజమాన్యం నాగిరెడ్డి డాక్టర్ రాజశేఖర్ అలాగే పిల్లల డాక్టర్ శ్రీనివాస్ , స్థానిక మాజీ మేయర్, రాహుల్ హాస్పిటల్ స్థానిక ప్రజా ప్రతినిధి, మాజీ ఒక దళిత మహిళను చూడకుండా చంపి వేస్తామని బెదిరించడం ఇది సిగ్గుమాలిన చర్య. దీనిపైన చట్టపరంగా ఈ డాక్టర్ల పైన చర్య తీసుకొని, ఆసుపత్రి అనుమతిని రద్దు చేయాలి దళిత మహిళ అయినా తనకు వయసుకు విలువ లేకుండా డాక్టర్లు ప్రజా ప్రతినిధులు బెదిరించి స్థానిక శాసనసభ్యులు అభివృద్ధి కిబాటలు నడుస్తే, తనను ఇబ్బంది పెడుతూ ప్రజలు తప్పుదోవ పట్టిస్తున్న నాయకుల పై చర్యలు తీసుకోవాలని, దీనికి బాదులైన వారిపైన మహిళ డిహెచ్ఎం అధికారి పైన పెట్టిన కేసును ఎత్తివేసి ,వీరిపైన చట్టపర చర్య తీసుకోవాలని, నాగిరెడ్డి రాజశేఖర్ శ్రీనివాస్ పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని పెట్టాలి డిమాండ్ చేస్తున్నాం . నేను యెడల ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం. కార్యక్రమంలోమాదిగ మిత్రమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య మాదిగ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్, మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పల్లె బాబు మాదిగ, మాది హక్కుల దండోరా జిల్లా నాయకులు మైస రవీందర్, మాదిగ గొట్టే తిరుపతి, నగేష్ రాములు, ఈదునూరు కొమరయ్య మాటూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి స్వాగతిస్తున్నాం నర్ల గోపాల్ యాదవ్

- బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు

**సుల్తానాబాద్,మే 01(జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్బంగా పెద్దపల్లి జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్ మాట్లాడుతూ,గత కొద్ది సంవత్సరాలుగా బీఎస్పీజాతీయ అధ్యక్షురాలు మాయావతి చేస్తున్న డిమాండ్ కు తలవొగ్గి దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి స్వాగతం. మాయావతి డిమాండ్ ను ప్రజల్లోకి తీసుకెల్లి ప్రజా చైతన్యానికి ప్రధాన కారణం బహుజన్ సమాజ్ పార్టి,గతంలో పెద్దపల్లి జిల్లాలో బహుజన్ సమాజ్ పార్టీ అధ్వర్యంలో బిసి కులగణన కోరకు 100రోజులకు పైగా రీలే నిరహార దిక్షలు చేసినారని గోపాల్ యాదవ్ గుర్తు చెసినారు, లేదంటే దేశంలో ఇప్పటివరకు పూర్తిస్థాయిలో రాజ్యాంగ ఫలాలు దక్కని బాధిత సమాజం మరింత నష్టపోయే ప్రమాదం ఉంటుంది. ఈ విషయంలో కూడా ప్రభుత్వం తగిన విధానాన్ని రూపొందించాలి, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శీ కాంపెల్లి బాబు పెద్దపల్లి నియెజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, పెద్దపల్లి నియెజకవర్గ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్ పాల్గొన్నారు.



## ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల విజయకేతనం

**సుల్తానాబాద్,మే 01( జనం సాక్షి):** సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఏ సౌజన్య (583), డి నందు ప్రియ (582), ఎన్ రోహిత్ రెడ్డి (582) రాష్ట్రస్థాయి మార్కులు సాధించడమే కాక పరీక్షలకు హాజరైన 53 మంది విద్యార్థులలో 43 మంది విద్యార్థులు 520 కు పైగా మార్కులను సాధించారు. ఫలితాలను సాధించిన విద్యార్థులను విద్యాసంస్థ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందిస్తూ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం హర్షనీయమని, విద్యార్థుల విద్యా ప్రగతి ద్యేయంగా అత్యుత్తమ విద్యా ప్రణాళికతో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో వివేకానంద విద్యార్థుల ప్రతిభ

**సుల్తానాబాద్,మే 01(జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో సుల్తానాబాద్ పట్టణంలోని వివేకానంద విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. 100% ఉత్తీర్ణత సాధించడంతోపాటు, అత్యధిక మార్కులు సాధించిన పిన్నింటి అనుకృతిని వివేకానంద పాఠశాల వ్యవస్థాపకులు భూసారపు బాలకిషన్ ప్రసాద్ తో పాటు పాఠశాల డైరెక్టర్ రవీందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సాయికిరణ్, అధ్యాపకులు సునీల్ తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## కార్మిక చట్టాలను వినియోగించుకోవాలి : జడ్జి దుర్గం గణేష్




**సుల్తానాబాద్,మే 01(జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం కొరకు మండల న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించాలని, ప్రజలకు న్యాయ సహాయం అందించేందుకు మండల న్యాయసేవాధికార సంస్థ ముందుంటుందని అన్నారు. ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మండల న్యాయ సేవాదికార సంస్థ పనిచేస్తుందని అన్నారు. ప్రతి కార్మికుడు కార్మిక చట్టాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ప్రజలకు కార్మిక చట్టాల గురించి వివరించారు. అనంతరం మేడే సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మున్సిపల్ కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు,, సెంకడ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య,, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, చీకటి సంతోష్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, న్యాయవాదులు వొడ్నాల రవీందర్, అవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్, సామల రాజేంద్ర ప్రసాద్, గుడ్ల వెంకటేష్ , మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు పాక మహేష్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.